GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 7 | సంచిక : 03 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 01-09-2024 | పేజీలు : 3

# ఆగని వర్షం
# ఆగిన జనజీవనం



- ఎపి, తెలంగాణ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ
- రోజుల పాటు వానలే
- ఉమామహేశ్వర క్షేత్రాన్ని చుట్టుముట్టిన వరద
- కుప్పకూలిన దేవాలయం







**టీ మీడియా, ఆగస్టు 31,హైదరాబాద్/అమరావతి**

ఎపి, తెలంగాణజిల్లాలలో పలు జిల్లాలో వర్షం దంచికొడుతున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో ఎడతెరపి లేకుండా వాన పడుతున్నది. హైదరాబాద్‌తోపాటు జీహెచ్ఎంసీ పరిధిలో వాన కురుస్తున్నది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.రెండు గంటల వ్యవధిలో మంగళగిరిలో 86మీమీ, తుళ్లూరులో 79మీమీ రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది.విజయవాడలో భారీగా, ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ద్విచక్ర వాహనాలు మరికొన్ని గంటల పాటు రోడ్ల పైకి రావొద్దని పోలీసుల హెచ్చరికలు జారీ చేశారు. వాగులు, వంకలు, రోడ్లు, డ్రైన్లు జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విశాఖ, ఎన్టీఆర్, బాపట్ల, ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లాలో ప్రాథమిక పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తున్నది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నల్లమల అటవీ ప్రాంతంలో జోరువాన పడుతున్నది. దీంతో ఉమామహేశ్వర క్షేత్రాన్ని వరద నీరు చుట్టుముట్టింది. వరద ఉధృతికి జలపాతాలు కనివిందు చేస్తున్నాయి. కాగా, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇక, జడ్చర్లలో ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తున్నది. దీంతో పట్టణంలో ప్రభుత్వ దవాఖానను వరద నీరు చుట్టుముట్టింది. హాస్పిటల్ ప్రవేశమార్గంలో మోకాల్లోతు నీరు ప్రవహిస్తున్నది. దీంతో రోగులు, బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్దకొత్తపల్లి మండలం గంట్రావ్‌పల్లిలో పాత ఇల్లు కూలిపోయింది. అభంగాపూర్ వద్ద వాగు పారుతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. మందిపల్లి, పాతపల్లి, ఎమోనోన్‌పల్లి వద్ద వాగు ఉధృతికి వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దామరగిద్ద మండలంలోని పొలాల్లో వరిపంట నీటమునిగింది.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్కు వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో తిమ్మజిపేటలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నాగర్‌కర్నూల్‌లో 8 సెం.మీ., అచ్చంపేటలో 7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది.

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో

నల్లగొండ, సూర్యాపేటలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నది. పలు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హుజూర్‌నగర్‌లో రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. వరంగల్, హనుమకొండ, కాజీపేట, స్టేషన్‌ఘన్‌పూర్, పరకాల, మహబూబాబాద్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, తొర్రూరులో వాన పడుతున్నది. గార్లలో పాకాల వాగులో వరద ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో గార్ల నుంచి రాంపురం, మద్దివంచ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తొర్రూరు మండలం కంటయపాలెం వద్ద వంపు వాగు పొంగిపొర్లుతుండటంతో తొర్రూరు-కంటాయపాలెం మధ్య రాకపోకలను అధికారులు నిలిపివేశారు.

### కుప్పకూలిన పాండురంగ దేవాలయం

భారీ వర్షాలతో కరీంనగర్ జిల్లా కేంద్రంలో భారత్ థియేటర్ ప్రాంతంలోని 150 సంవత్సరాల చరిత్ర గల పాండురంగ దేవాలయం కుప్పకూలింది.ఇక జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ ఊర చెరువు మత్తడి పొంగిపొర్లడంతో అంబులెన్స్ నిలిచిపోయింది. దీంతో ఇద్దరు మహిళలను గ్రామస్తులు మత్తడి దాటించి అంబులెన్స్ వద్దకు చేర్చారు.

### వరద నీటిలో కలెక్టరేట్

భారీ వర్షాల కారణంగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం చుటు వరద నీరు చేరింది. పట్టణంలోని ప్రధాన రహదారులపై మోకాళ్లలోతు వరద నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉట్కూరు మండలం మల్లెపల్లి వాగు దాటే క్రమంలో వరద నీటిలో ఓ కారు కొట్టుకుపోయింది. అందులో ప్రయాణిస్తున్న నలుగురిని స్థానికులు కాపాడారు. నల్గొండ జిల్లా మాడుగుల పట్లిల మండల కేంద్రంలో వర్షానికి అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై వరద నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

### కొండ ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టాలి

**విజయవాడ :** గత మూడు రోజులుగా వస్తున్న వర్షాలకు నగరంలో పలు ప్రాంతాల్లో కొండ చర్యలు విరిగిపడి ప్రజల ప్రాణాలు కోల్పోవడం, నివాసాలు కోల్పోవడం ఆస్తి నష్టం జరగడం బాధాకరమని సిపిఎం ఫ్లోర్ లీడర్ 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. ఈరోజు గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలోని పర్యటించడం జరిగింది. రిటైనింగ్ వాల్ మంజూరైన పనులు ప్రారంభించకుండా కాలయాపన చేయడంతో కౌన్సిల్ దృష్టికి తేవడం జరిగిందని చెప్పారు. ప్రతి వర్షాలకి నగరంలో ఏదో ఒక కొండ ప్రాంతంలో ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయని తెలిపారు. ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరానికి 100 కోట్లు కొండ ప్రాంతాల అభివృద్ధికి తక్షణం కేటాయించి కొండ ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న కొండ ప్రాంత రిటైనింగ్ వాల్స్ నిర్మించాలి. నిర్మాణం సాధ్యం కానీ వారికి కబేల వద్ద ఖాళీగా ఉన్న పక్కా ఇల్లు ఉచితం గా కేటాయించాలి. రేకులు, తాటాకులు ,పాతబడిన ఆర్సీసీ ఇళ్లను పక్క గృహాలుగా నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రతి ఇంటికి ఐదు లక్షలు సహాయం చేయాలని కోరారు. పాడైపోయిన కాలువలు , యుజిడి లైను మెట్లు బాగు చేయాలి.

**నిండుకుండల్లా ప్రాజెక్టులు**

భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతున్నది. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో వరద పెరగడంతో గద్వాల జిల్లా జూరాల జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. జూరాలకు 3.21 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో 43 గేట్లు ఎత్తి దిగువకు 3.23 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. నాగార్జున సాగర్‌కు 3,12,093 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. దీంతో అధికారులు 26 క్రస్ట్ గేట్ల ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## రామగుండంలో రూ. 8 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్

- పవర్ సర్ ప్లస్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- కెసిఆర్ ఏం ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తావు
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**టీ మీడియా,అగస్ట్ 31,గోదావరిఖని ప్రతినిధి :**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగుండంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు దుర్మార్గపు ప్రభుత్వం రాజ్య మేలిందన్నారు. గత డిసెంబర్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇందిరమ్మ రాజ్యం నిర్మించే దిశగా పనిచేస్తున్నామన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రామగుండంలో ఎనిమిది వేల కోట్ల రూపాయలతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన కేంద్రాన్ని త్వరలో మంజూరు చేస్తామన్నారు. 24 గంటల పాటు విద్యుత్ ఉత్పాదన జరిపి రాబోయే 10 ఏళ్లలో తెలంగాణను సర్ఫస్ పవర్ రాష్ట్రంగా తీర్చిదిద్ది ఇతర రాష్ట్రాలకు విద్యుత్తును అమ్మే విధంగా తయారు చేస్తామన్నారు.ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి వారి టికెట్ల కోసం ఇప్పటికే ఆర్టీసీకి 2500 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచామని, రాష్ట్రంలో నాలుగు లక్షల 50వేల డబుల్ బెడ్ రూమ్ గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రతి నియోజకవర్గంలో 3500 డబుల్ బెడ్రూం లు నిర్మించి అర్హులైన నిరుపేదలకు అందిస్తామన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పాలించిన లక్ష రూపాయల రుణమాఫీ రైతులకు చేయలేకపోయిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే రెండు లక్షల రుణమాఫీ చేసి చూపామన్నారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేసిందన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఎవరైనా రైతులకు రుణమాఫీ జరగకపోతే సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేస్తే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి ఏడాది మహిళలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు, ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు.గత ప్రభుత్వం రెసిడెన్షియల్ కళాశాలలకు గత ఏడాది మూడు కోట్ల రూపాయలను మాత్రమే వెచ్చించిందని, తమ ప్రభుత్వం ఈ ఏడాది కోసం ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేరుస్తుంటే పదేళ్లపాటు ప్రజలను మోసగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ప్రజల్లోకి వస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉచిత ప్రయాణం వద్దని ప్రజలకు చెబుతారా లేదా రెండు లక్షల రుణమాఫీ వద్దని చెబుతారా అని ప్రశ్నించారు.బహిరంగ సభలో మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు మక్కాన్సింగ్, వినోద్, వివేక్, ప్రేమ్సాగర్ రావు, విజయ రమణారావు, లక్ష్మణ్ కుమార్ తోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త రెవెన్యూ చట్టం రూపకల్పనపై దృష్టి సారించాలి...

### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



**టీ మీడీయా, ఆగస్టు 31, హైదరాబాద్ బ్యూరో:** కొత్త రెవెన్యూ చట్టం ముసాయిదాపై అభిప్రాయ సేకరణ పూర్తయిన నేపథ్యంలో.. చట్టం రూపకల్పనపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలన్నింటినీ ఒకే దగ్గర పొదుపరిచి పరిశీలించాలన్నారు. ఇందులో రైతాంగానికి ఏది అవసరమో ఆ అంశాలను కొత్త చట్టంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి, పరిస్థితులకు తగినట్లు భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్త రెవెన్యూ చట్టం తీసుకురాబోతున్నామన్నారు. రెవెన్యూ చట్టం లోపభూయిష్టంగా ఉండడంతో రైతులు, భూ యజమానులు కష్టాలుపడ్డారని.. ధరణితో భూ సమస్యలు పెరిగాయన్నారు. తప్పులు పునరావృతం కాకుండా ఉండేలా మేధావులు, నిపుణులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, రైతులు, సామాన్య ప్రజల నుంచి కూడా అభిప్రాయాలను స్వీకరించామన్నారు.ముసాయిదాపై ఈ నెల 2న శాసనసభలో చర్చించి అదేరోజు హైదరాబాద్‌లోని భూపరిపాలన ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ డొమైన్‌లో పెట్టామన్నారు.

## ఏ విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి..



**-కలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్**

**టీ మీడీయా, ఆగస్టు 31, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాగల రెండురోజులు పాటు అంత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ఫైర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి,

మిగతా 3లో..

## విజయవాడలో నలుగురు మృతి..

### ఎక్స్‌గ్రేషియా ప్రకటన



**టీ మీడియా, ఆగస్టు 31, అమరావతి:** భారీ వర్షాలకు విజయవాడ మొగల్రాజపురంలో ఇళ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. దీంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బండరాళ్లు విరిగి ఇళ్లపై పడిన ఘటనలో మేఘన, బోలెం లక్ష్మి, లాలు, అన్నపూర్ణ అనే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సహాయక చర్యలపై అధికారులతో సీఎం మాట్లాడారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ మేరకు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం పొంచి ఉన్న చోట నుండి స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించే అంశంపై కసరత్తు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రెండు మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అటు ప్రజలు, ఇటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. అధికారుల సూచనలను ప్రజలు తప్పకపాటించాలని సీఎం కోరారు.

# జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు

- అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్

**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా అధికారులు, సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలి. రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి తూఫానుగా మారినందున వనపర్తి జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందస్తు చర్యల పై వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, పంచాయతీ సెక్రటరీలు స్థానికంగా ఉండాలని ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు కుంటలు తెగిపోవడానికి అవకాశం ఉందనే అంచనా ఉన్న వాటిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. రోడ్లు, కల్వర్టుల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఒకవేళ తెగిపోయిన, కల్వర్టులు ఓవర్ ఫ్లో అయిన వెంటనే అటువైపు ఎవరు వెళ్లకుండా బారికెడ్ ఏర్పాటు చేసి సిబ్బందిని ఉంచాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి కుటుంబాలను వెంటనే ఖాలి చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. మత్స్యకారులు మత్స్య వేటకు వెళ్లవద్దని అదేవిధంగా పశువులను మేతకు ఇడవవద్దని ప్రజలను కోరారు. ముఖ్యంగా కృష్ణ నది పరివాహక గ్రామాలు చింతరెడ్డి పల్లి, ఇర్లదిన్నె, నందిమల్ల, కిష్టంపల్లి, మూలమల్ల, జూరాల, గుంటిపల్లి, మోట్లంపల్లి, కత్తే పల్లి, ఆరేపల్లి, రేచింతల, వైశాగాపూర్, రామమ్మపేట, రంగాపూర్, రాంపూర్, జనుంపల్లి, మునగామాన్ దీన్నే, పెంచికల పాడు, బుర్దిపాడ్, గుమ్మడం, యాపర్ల, గడ్డ బస్వాపురం, పెద్దమారు,చిన్నమారు, బెక్కెం, వెల్తురు, సోలిపూర్, కాలూరు, చెన్నేపాడు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తుఫాను వల్ల ఏదైనా సమస్యలు వస్తె కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. తూఫాన్ కంట్రోల్ రూమ్ నెం.08545-233525, 08545-220351,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, పి.డి. డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఇరిగేషన్ ఈ.ఈ మధుసూదన్ రావు, పంచాయతీ రాజ్ ఈ. ఈ మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, డియల్పీఓ రఘునాథ్, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాలనలో పాఠశాలలకు మరుగుదొడ్లు కరువు

- వర్షంలోనే సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ఎమ్మెల్యే

**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలో గల సమస్యలను గుర్తించారు. శిధిలావస్థలో ప్రభుత్వ ఆసుపత్రిలోని పలు విభాగాలను శనివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి అభివృద్ధి, కళాశాల పటిష్టం కోసం కావలసిన నివేదికలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎర్రటి ఎండకు గొడుగు పట్టుకునే ఎమ్మెల్యే కాదు ఆయన ఎడతెరిపి లేని వర్షంలో సైతం ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన చర్యలపై అధికారులను అప్రమత్తం చేసే అతి సామాన్యమైన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. రోగులకు మెరుగైన వైద్యం అందించే జిల్లా ఆస్పత్రి ఈ తరహాలో ఉంటే ప్రజారోగ్యాన్ని ఏ విధంగా కాపాడగలమని అధికారులను ఆయన ప్రశ్నించారు.సత్వరమే ప్రభుత్వాసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారుచేసి తన అందించాల్సిందిగా అధికారులను ఆయన ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. కళాశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం నూతన మరుగుదొడ్లు నిర్మించిన అవి నిరుపయోగంగా ఉన్నాయని వాటి వలన విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేదని వారు ఎమ్మెల్యే దృష్టికి శ తీసుకొచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు మాట్లాడుతూ 15 రోజుల్లో కళాశాలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధికి సంబంధించిన నిధుల విషయంలో నివేదికలు తయారుచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. యుఆర్ఎస్ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంను ఆయన పరిశీలించి నాణ్యవంతైన ఆహారాన్ని విద్యార్థులకు కందించాలనీ వారికి సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వైద్యం విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగంపై అప్రమత్తంగా ఉండండి

- మండ ఏఈ ప్రభాకర్ రెడ్డి..

**టీ మీడియా, ఆగస్టు 31, మహానంది:**



అల్పపీడనం ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో అల్పపీడనం ప్రభావంతో, ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తాయని, ఆ వర్షాలు కురిసినప్పుడు మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను,తడి చేతితో తాకవద్దని తెలిపారు.ఈ వర్షాల దాటికి విద్యుత్ స్తంభాలు విరిగిపడే అవకాశం ఉందని,రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని,రైతు సోదరులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు. పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను ఆరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని అని తెలిపారు. ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,1912 నెంబర్ కు గానీ,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి, ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు. అప్రమత్తంగా లేకపోతే, విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీధర్ బాబు

**టీ మీడియా , ఆగస్టు 31,పెద్దపల్లి బ్యూరో:**



రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత 8 నెలల నుంచి రామగుండం అభివృద్ధి గురించి స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించారని, ముఖ్యంగా రామగుండం బీ పవర్ హౌస్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం కోసం కృషి చేశారని అన్నారు. రామగుండం లోని స్థానిక ప్రజలకు ఉపాధి అందించాలని ఉద్దేశంతో 8 వేల పై చిలుకు కోట్లతో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఒక నెల రోజుల లోపు 100 మందికి ఉపాధి కల్పించే రూరల్ టెక్నాలజీ సెంటర్ అనే సాఫ్ట్ వేర్ సంస్థను రామగుండంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా పెద్దపల్లిలో సుల్తానాబాద్ వద్ద కూడా రూరల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు 10 ఎకరాల స్థలం గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనే ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటుంది, అదే సమయంలో ప్రైవేటు ఉపాధి అవకాశాలు మన యువత అందుకునే విధంగా వారికి అవసరమైన శిక్షణ కల్పించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వీటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని , ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గోదావరిఖని పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు సింగరేణి ఖాళీ స్థలాన్ని సేకరించి మొదటి సంవత్సరం 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించి అందిస్తామని, దీనిని త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. గతంలో దివంగత నేత వైయస్సార్ హయాంలో సింగరేణి ప్రాంతంలో 20 వేల పట్టాలు పంపిణీ చేశామని, మరో 4 ,5 వేల మంది భూముల రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.



## ఆలంపల్లి-గిరిగంటిపల్లి మధ్య రాకపోకలు బంద్

**టీ మీడీయా, ఆగస్టు 31,వికారాబాద్:**

శుక్రవారం రాత్రి నుండి శనివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షం కారణంగా పాలంపల్లి నుండి గిరిరెడ్డిపల్లి మధ్య గల మార్గం పూర్తిగా నీటితో నిండిపోయింది.ప్రధానంగా ఆలంపల్లి వద్ద గల రైల్వే అండర్ బ్రిడ్జి మధ్య నీరు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా ఆలంపల్లి-గిరిరెడ్డిపల్లి మధ్య రాకపోకలను నిలిపివేశారు. ఇరుపక్కల రాకపోకలను నిషేధిస్తున్నట్టు వికారాబాద్ టౌన్ సిఐ నాగరాజ్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి భారీగా ప్రవహిస్తున్న నీటి వద్దకు వెళ్లవద్దని ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కులగణన చేసిన తరువాతనే ఎన్నికలకు పోవాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :**



దేశంలో బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచాయి వాటి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం కూడా కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని.ఈ విషయాన్ని కులగణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోవద్దు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా కులగణన చేసిన తరువాతనే ఇచ్చిన మాట కట్టుబడి ఎన్నికలకు పోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష యాదవ్ డిమాండ్ చేశారు.దే, కులగణన చేసే సమయం నెలన్నర కూడా పట్టదని కనుక వెంటనే కులగణన చేయాలని అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీలు కోరుతున్నాయని దానిలో అధికార పార్టీ సభ్యులే ఎక్కువగా ఉన్నారని ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో ఒకే వర్గానికి మేలు జరిగిందని వాదన ఉందని కనుక ఎక్కువ శాతం ఉన్న వారికి తక్కువ సీట్లు వస్తున్నాయని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో 10 సీట్లు ఏకంగా అగ్రవర్ణాలకే చెందాయని రెండు రిజర్వు ఎస్సీలకు ఉన్నాయని మిగతా కులాలకు వర్గాలకు నిరాశే ఎదురయిందని కనుక జిల్లాపరిషత్ నుండి ఎంపీపీ, జెడ్పి.టి.సి, మున్సిపల్ చైర్మన్లు అధిక శాతం కింది స్థాయి వారికి రావాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గౌనికాడి యాదయ్య, శివకుమార్, రమేష్, రాములు పాల్గొన్నారు.

## చంద్రయ్య మృతికి సంతాపం

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :**



శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామానికి చెందిన వడ్డే చంద్రయ్య ఇంటి గోడ కూలి మరణించడం జరిగింది.చిన్నారెడ్డి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.చిన్నారెడ్డి ఎమ్మార్వోతో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం తరఫున రావాల్సిన కొత్త ఇల్లు మంజూరి గురించి. ప్రభుత్వం ద్వారా అందాల్సిన ఆర్థిక సాయం ను కలెక్టర్ తో మాట్లాడి త్వరగా అందజేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, కదిరే రాములు,బి కృష్ణ, కిరణ్ కుమార్,వేణాచారి, పరుశురాం,గడ్డం వినోద్, యోగానంద రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## సాకి చెరువును పరిశీలించిన రంగనాథ్ ..

- 18 ఆక్రమణలు గుర్తింపు
- అందరికీ నోటీసులు

**టీ మీడియా, ఆగస్టు 31, పటాన్ చెరు :**



హైడ్రా కమిషనర్ రంగనాథ్ పటాన్‌చెరు ప్రాంతంలో నేడు పర్యటించారు. స్థానికంగా ఉన్న సాకి చెరువును ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో పరిశీలించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సాకి చెరువులో ఎఫ్టీఎల్ పరిధిలో మొత్తం 18 అక్రమ నిర్మాణాలను గుర్తించామని తెలిపారు. ఇన్‌కోర్ సంస్థ ఏకంగా చెరువు తూమును పూర్తిగా పూడ్చి అపార్టుమెంట్ కట్టినట్లుగా ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. దీనిపై మరిన్ని వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు.. అలాగే అమీన్ చెరువు ఆక్రమణలపై సమగ్ర విచారణ జరుపుతున్నామని చెప్పారు.. ఇప్పటికే ఈ ప్రాంతవాసులకు నోటీసులు పంపామన్నారు..

### జగన్‌కు నోటీసులపై క్లారిటీ

మాజీ సీఎం జగన్‌కు హైడ్రా నోటీసులు ఇచ్చిందనే ప్రచారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. సోషల్‌మీడియాలో వస్తున్న అలాంటి వార్తలు పూర్తిగా అవాస్తవాలని కొట్టి పడేశారు. ఎవరో కావాలనే తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. జగన్‌కి ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని వెల్లడించారు.

## టిడిపి శ్రేణులు పూర్తి సహకారమివ్వండి : మంత్రి లోకేశ్

**టీ మీడియా, ఆగస్టు 31, అమరావతి :**



వరద ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి నేతలు, కార్యకర్తలు పూర్తి సహకారం అందించాలని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. శనివారం ఎక్స్ వేదికగా లోకేశ్ పోస్టు పెట్టారు. వరద ప్రాంతాల్లోని ప్రజలు బయటకు రావద్దని సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ అలర్ట్ మెసేజ్‌లు గమనించి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొండ చరియలు విరిగిపడే, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి నేతలు, కార్యకర్తలు పూర్తి సహకారం అందించాలని కోరారు. విపత్తుల కష్ట సమయంలో టిడిపి అండగా ఉంటుందనే భరోసా కల్పించాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

### నిరంతరంగా భజనలు

**టీ మీడియా ,ఆగస్టు 31,జిన్నారం :**



మండలం నల్తూరు గ్రామంలో ఈనెల నుండి వచ్చే నెల 3 తేది వరకు భజన భక్తుడు కనకాచారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో విరామం లేకుండా షిఫ్టుల వారికి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు. 12 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు. రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు. విరామం లేకుండా భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిన్నారం మండలంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో సరైన సమయంలో వర్షాలు కురవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రైతులకు ప్రజలకు శుభం కలిగే విధంగా నిరంతంగా భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్‌లి పాల్గొని భజన భక్తులతో కలిసి భజన చేయడం జరిగింది. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో గ్రామ ప్రజలతో కలిసి బజన కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందని తెలుపుతూ జిన్నారం మండలంలోని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చేస్తున్న ప్రధాన కార్యక్రమం అభినందనీయమని అన్నారు.అలాగే భజన భక్తులు మాట్లాడుతూ భజన కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ సహకారంతో భజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని భజన భక్తులు తెలిపారు. గత సంవత్సరం కూడా ఇలాగే భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

## ప్రజలు ,అధికారులు జాగ్రత్తలు పాటించాలి

- ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :**



రాష్ట్ర ప్రజలకు వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని భారీగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ఏఐపిసి కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డిసూచించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపినందున రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు.చెరువులు కుంటలు ఏలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సాధించాలి అని వారు తెలియజేశారు.మరి ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ఉన్నచోట జాగ్రత్త వహించాలని కోరారు. ప్రజలకు విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు. అలాగే ముఖ్య అవసరాలు ఉంటేనే ప్రజలు , పిల్లలు బయటకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో శినివారం శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి. వనపర్తి పట్టణంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రావణమాసం చివరి శనివారం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ శ్రీ ఆంజనేయస్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వేద పండితులు కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదాన్ని అందించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవున్ని మొక్కుకోవడం జరిగింది.

## జేబీ జువెల్లర్స్ నూతన షాప్ ను ప్రారంభించిన చిన్నారెడ్డి

**టీ మీడీయా, ఆగస్టు 31,వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో జేబీ జువెల్లర్స్ నూతన షాప్ ను ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి షాప్ పూజలో పాల్గొని జేబీ వెంకట్ కి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. చిన్నారెడ్డిని షాప్ నిర్వాహకులు పుష్ప గుచ్ఛం ఇచ్చి,శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ యాదవ్,కదిరే రాములు,ఖమ్మర్ మియా,బి కృష్ణ, కిరణ్ కుమార్,చెన్న రాములు, రాగి వేణు, వేనాచారి, పరుశురామ్,గడ్డం వినోద్, అసిఫ్, రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి బ్యూరో :**



శ్రావణ మాసం చివరి శనివారం సంధర్భంగా శ్రీ తిరుమలయ్య గుట్ట దైవ దర్శనానికి వచ్చిన భక్తుల సౌకర్యం కోసం నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేయటం జరిగింది. అలాగే వృద్ధులకు, చిన్నపిల్లలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభినయ్, కార్తీక్, ప్రేమ్, మహేష్, శరత్, భిమేశ్వర్, సర్వేశ్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఘనంగా సన్మానం

**టీ మీడియా ,ఆగస్టు 31,మంచిర్యాల బ్యూరో :**



ఆర్కే 7 గనిలో ఉద్యోగ విరమణ పొందుతున్న కార్మికులను లితెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఎంతో సుదీర్ఘ కాలం పాటు సింగరేణి సేవలందించి కంపెనీలో మెరుగైన సేవలు అందించారని కొనియాడారు. లిపదవి విరమణ అనంతరం తమ జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపింది.ఈ కార్యక్రమంలో బానోత్ రాజు నాయక్ ,రధరపు మల్లేష్ పాదం శ్రీనివాసు ,సప్ప రాజు,నర్సింగం ,కత్తి రాకేష్ సిద్ధం తిరుపతి,గురుమూర్తి ,సుభాని శ్రీనివాస్ ,శ్రావణ్ తోపాటు గని మేనేజర్ మరియు ఇతర అధికారులు గని కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మ దిన వేడుకలు

**టీ మీడియా,ఆగస్టు 31, చిన్నంబావి:**



చిన్నంబావి మండల కేంద్రం లో కొల్లాపూర్ మాజీ శాసన సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, జన్మ దిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కొప్పునూర్ సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, మాజీ మండల కో ఆప్షన్ కాజా పాషా, పెద్ద దగడ మాజీ ఉప సర్పంచ్ చిన్న కొండయ్య, మహేష్ యాదవ్, శరత్, భాస్కర్, ఇటిక్యాల మహేష్ యాదవ్, నాగ శేషు, దినేష్ కుమార్ రెడ్డి, చంద్రుడు, భీముడు యాదవ్, మైబు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

